




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 354 | కర్నూలు | ఆదివారం జనవరి 25 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

**ఆ దిగా ప్రభుత్వం అడుగులు**

**స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**






చిత్తూరు,జనవరి24(శ్రీచక్ర) :ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళు_న్నామని చంద్రబాబు అన్నారు.

# నగరిలో సిఎం చంద్రబాబు పర్యటన

**5వేల ఎకరాల్లో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటుకు హామీ**

**కృష్ణాజలాలను తరలించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వినతి**




చిత్తూరు,జనవరి24(శ్రీచక్ర) నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్రను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వేస్ట్‌ను ఏడాదిన్నరలో పూర్తిగా తొలగించామని చంద్రబాబు తెలిపారు.పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విశాఖపట్నం, గుంటూరులో ఇప్పటికే ప్లాంట్లు పనిచేస్తున్నాయన్నారు. రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులోనూ నూతన ఎ÷–లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలు తయారుచేసిన కంపోస్ట్‌ను రైతులకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. చెడు ఆలోచనలతో నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని సీఎం అన్నారు. రానున్న ఐదేళ్లలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండేలా స్వచ్ఛాంధ్రను తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏడాది నుంచి ఉద్యమంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రను నడిపిస్తున్నామని చెప్పారు. మార్చి నాటికి 1.12 కోట్ల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ గా నిలబెట్టామని, ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్ దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకున్న కేంద్రం**

**రోజ్‌గార్ మేళాలో మంత్రి శ్రీనివాస వర్మ**

విశాఖపట్నం,జనవరి24 (శ్రీచక్ర) విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు.సాగర్ మాల కన్వెన్షన్స్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కుకార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు . మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు.

# 61 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, జనవరి 24(శ్రీచక్ర) : దేశవ్యాప్తంగా జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవుతున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు.బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు.ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

# నేడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి..

**నివాళులర్పించిన సీఎం చంద్రబాబు**

జనవరి 24(శ్రీచక్ర) : మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా ఆయనకు టీడీపీ నేతలు ఘన నివాళులు అర్పిస్తున్నారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన నేతగా పరిటాల రవీంద్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.ప్రజాసేవనే ధ్యేయంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన ఆయన.. అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అనంతపురం జిల్లా ప్రజల విశ్వాసాన్ని పొందారని చెప్పారు.



ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు సీఎం చంద్రబాబు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పరిటాల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.

# కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

**రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి**

**అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది**

**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు**



విశాఖపట్టణం ,జనవరి24(శ్రీచక్ర) సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ÷–లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

# పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.. 27న అఖిలపక్షం



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి.

**ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ** జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బడ్జెట్ 2026–27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు–2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్–2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు–2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు.కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# సంపాదకీయం

## ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది. అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు. డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు. ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

# ఇంటింటి చెత్తసేకరణ 100% జరగాలి

### తడి, పొడి చెత్తా వేర్వేరుగా సేకరించాలి
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): నగరంలో ఇంటింటి చెత్తా సేకరణ 100 శాతం పక్కాగా అమలయ్యేలా అన్ని శానిటేషన్ డివిజన్లలో కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై శానిటేషన్ ఇన్స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తడి, పొడి చెత్తాను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజూ 100 శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరిగేలా సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలసత్వం లేదా మిస్ అవ్వడం జరిగితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ స్పాట్స్ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో మళ్లీ చెత్తా వేయకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ ద్వారా వాహనాల కదలికలను పర్యవేక్షించాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రధాన రహదారులు, మార్కెట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. మురుగు కాలువల క్లీనింగ్, డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నెగటివ్ ఫీడ్‌బ్యాక్ లేదా ఫిర్యాదు వచ్చిన రోజే ఫీల్డ్ విజిట్ చేసి సమస్యను పరిష్కరించి క్లోజ్ చేయాలని సూచించారు. స్లూ ఫీల్డ్ టీమ్‌లు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేలా పనిచేయాలని, ప్రతి ఫిర్యాదుపై పూర్తి బాధ్యతతో స్పందించాలని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ సిబ్బంది పనితీరు మెరుగుపడితేనే నగరంలో పరిశుభ్రత స్థాయి మరింత పెరుగుతుందని అన్నారు. రేపటి నుంచి అన్ని ఫీల్డ్ సిబ్బంది, ఐవీఆర్ఎస్ సూపర్‌వైజర్లు పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల ద్వారా రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలి

### పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర): అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం తదితర అంశాలపై ఆరా తీశారు. భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, భోజనం బాగుందని తెలిపారు. అనంతరం భోజనం చేస్తున్న వారిని ఎక్కడి నుంచి వచ్చారు? భోజనం ఎలా ఉంది? పరిమాణం సరిపోతుందా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలు సానుకూలంగా స్పందించి, అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనం రుచికరంగా ఉందని, నాణ్యత కూడా బాగుందని కలెక్టర్‌కు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ తగినంత భోజనం అందేలా చూసుకోవాలని, ఎవరూ భోజనం విషయంలో ఇబ్బంది పడకూడదని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించగా, మధ్యాహ్న భోజన సమయంలో సుమారు 750 టోకెన్లు అందిస్తున్నట్లు సిబ్బంది వివరించారు. అలాగే క్యాంటీన్ పరిసరాలు, భోజనం చేసే ప్రాంగణం, సర్వింగ్ ప్రాంతాలు పూర్తిగా శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, భోజన తయారీ నుంచి సర్వింగ్ వరకు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు.

# ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలి

### జీరో-గ్యాప్ శానిటేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కల్లూరు, జనవరి 24 (శ్రీచక్ర): ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం పర్ల గ్రామ పంచాయతీలో "జీరో- గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే పాల్గొన్నారు.. అనంతరం సచివాలయం, పిహెచ్సీ ప్రాంగణంలో మొక్కలు నాటి, స్వచ్ఛ రథం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని అధికారులను ఆదేశించారు.. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జీరో?గ్యాప్ శానిటేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.. తమ ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ అంశంలో ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ×శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందిరాష్ట్ర ప్రభుత్వం శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో 8 మండలాలకు స్వచ్ఛ రథాలు వచ్చాయని,రెండవ దశలో 8, మూడవ దశలో 9 స్వచ్ఛ రథాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు "స్వచ్ఛ రథం" వాహనాలు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపాడు. ఈ వాహనాలు ఇంటింటికీ తిరిగి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, పుస్తకాలు, ఇనుము, గాజు సీసాలు వంటి పొడి వ్యర్థాలను సేకరించి, దానికి బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు అందిస్తాయన్నారు..స్వచ్ఛ రథాన్ని ప్రజలు వినియోగించుకుని గ్రామాలలో పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ పాణ్యం పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పేర్కొన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసేందుకు ప్రభుత్వం కృషించేస్తోందన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా క్షేత్రస్థాయిలో పారిశుధ్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందన్నారు. తమ ఇళ్లలో వ్యర్థాలుగా ఉన్న ప్లాస్టిక్, గాజు, ఇనుము, అట్టపెట్టెలు, పుస్తకాలు వంటి సామగ్రిని స్వచ్ఛ రథాలకు అందించి వాటికి బదులుగా కిరాణా సరకులు, ఇతర వస్తువులు తీసుకోవచ్చన్నారు.. చెత్త నుండి సంపద సృష్టిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వ్యర్థాల నిర్వహణ ను చేపట్టి, స్వచ్ఛమైన ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి చేస్తోందని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### ట్రాఫిక్ నియమాలు పాటించి 100 సంవత్సరాలు జీవించాలి
### డ్రైవింగ్‌లో సత్ప్రవర్తన తప్పనిసరి
### గోల్డెన్ అవర్ లో చికిత్స కు తోడ్పడాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): డ్రైవింగ్ సమయంలో బాధ్యతతో వ్యవహరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో 37 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లెక్చర్ హాల్ లో మెడికల్, కళాశాల విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు ప్రమాదాల నివారణ, గుడ్ సమారిటన్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నిర్లక్ష్యం, అతివేగం, మత్తులో వాహనం నడపడం వంటి చర్యలు అమూల్యమైన ప్రాణాలను హరించేస్తున్నాయని , కర్నూలు జిల్లాలో గత ఏడాది రోడ్డు ప్రమాదాల కారణంగా 330 మంది మృతి చెందగా, 719 మంది గాయపడ్డారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రమాదాల్లో మరణించిన వారిలో 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువకులే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ వయస్సు వారు కుటుంబాలకు, సమాజానికి, దేశానికి అత్యంత విలువైన సంపద అని కలెక్టర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం (ఓవర్ స్పీడ్), మత్తులో వాహనం నడపడం (డ్రంకన్ డ్రైవ్), ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలే కారణమవుతున్నాయని తెలిపారు. ఈ చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ గమ్యస్థానానికి కనీసం 10 నిమిషాలు ముందుగా బయలుదేరే అలవాటు చేసుకుంటే, అతివేగం తగ్గించి ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ సూచించారు. ఇటీవల కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మత్తులో వాహనం నడపవద్దని, ఇతరుల ప్రాణాలతో పాటు తమ జీవితాన్ని కూడా ప్రమాదంలో పడేయవద్దని కలెక్టర్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదం జరిగితే, ప్రమాదం జరిగిన తొలి గంట (గోల్డెన్ అవర్)లోపు బాధితులను ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలా సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం కింద రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తారని చెప్పారు. సహాయం చేసిన వారి వ్యక్తిగత వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదని, వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లు నడిపే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం విధించిన రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. సమిష్టి బాధ్యతతో, రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగితే ఈ ఏడాది కనీసం 50 శాతం వరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శాంత కుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం , నిద్ర లేకుండుట ప్రధాన కారణాలని తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటో, లారీ, ద్విచక్ర వాహనదారులతో పాటు విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రహదారి నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స, రక్తస్రావం నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు అందించగలిగితే మరణాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు..

## ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్ కు సాగునీరు విడుదల: నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, జనవరి 24 (శ్రీచక్ర): నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నాలుగు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు, మల్యాల పంపు హౌస్ రెండు మోటార్ల ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో శనివారం సాగునీరు విడుదల చేయడం జరిగిందనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 2వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి, ఈ రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి, ఈ జనవరి 15 తరువాత కే.సి. కెనాల్‌కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందనీ, ఈ సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలోనే నీటి సరఫరా విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో కే.సి. కెనాల్ పరిధిలోని మొత్తం ఆయకట్టు ఒక పంటకు పూర్తి సాగు నీరు అందించడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రబీ పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అవాస్థవ ప్రచారం రైతులు నమ్మవద్దని ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

## సైబర్ మోసాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**గణతంత్ర దినోత్సవ బహుమతులు అంటూ లింకులు పంపి సైబర్ మోసాలు చేస్తారు**

**గిఫ్ట్ కార్డుల లింకులను ఆశపడి క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతారు... జాగ్రత్త.**



కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, సైబర్ నేరగాళ్లు సామాన్య ప్రజలను మోసగించేందుకు వివిధ రకాల తప్పుడు లింకులు, నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని , సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని ప్రజలు అప్రమతంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం విజ్ఞప్తి చేశారు. గణతంత్ర దినోత్సవ బహుమతులు, అమర వీరులైన జవాన్లకు విరాళాలు , డొనేషన్స్ , ఫ్లాగ్ పంపిణీ కి డబ్బులు వంటి నకిలీ వెబ్ లింకులు పంపి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు సేకరించి మోసాలకు పాల్పడుతుంటారని ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. తెలియని లింకులపై క్లిక్ చేయరాదు. సోషల్ మీడియా లేదా వాట్సాప్ ద్వారా వచ్చే ఆఫర్లను నమ్మరాదు. అధికారిక వెబ్‌సైట్‌లు మరియు ధృవీకరించిన సమాచారాన్నే నమ్మాలి. మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటిపిలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దన్నారు. ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండండి. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు ఫిర్యాదు చేయండి. ఫిర్యాదులకు నేషనల్ సైబర్ హెల్ప్ లైన్: 1930 వెబ్‌సైట్: http://www.cybercrime.gov.in/ లో ఫిర్యాదు ను నమోదు చేయాలని కర్నూలు ఎస్పీ తెలిపారు. మీ సమాచారం గోప్యంగా ఉంటుందని బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ప్రజలకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కర్నూలు రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ బృందాలతో పలు చోట్ల కర్నూల్ పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా కర్నూల్ రైల్వే స్టేషన్ లోని రైల్వే పార్సిల్ కార్యాలయం, వెయిటింగ్ హాలు, ప్లాట్‌ఫారం, రైళ్లలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశారు. కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఆధ్వర్యం లో స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఈ ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూలు టు టౌన్ సిఐ మట్లాడుతూ రిపబ్లిక్ డే పురస్కరించుకుని కర్నూలు రైల్వేస్టేషన్‌లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా, అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు



# నంద్యాల లో ట్రాఫిక్ నియంత్రణపై మంత్రి ఫరూక్ ప్రత్యేక దృష్టి

**రూ. 3 కోట్లతో చామకాల్వ పై బ్రిడ్జి నిర్మాణం**

**ఎన్ కే రోడ్డు -ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం**

**శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి**

**వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు**












నంద్యాల జనవరి 24 (శ్రీచక్ర): నంద్యాల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీని శాశ్వత ప్రాతిపదికన నియంత్రించేందుకు వీలుగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్యలు చేపట్టారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న లో – లెవెల్ బ్రిడ్జి వద్ద వరదల సమయంలో రాకపోకలు బంద్ కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్జీవో కాలనీకి శ్రీనివాస నగర్ – నూనెపల్లె (ఎన్ కే రోడ్డు ) నుంచి రాకపోకల అనుసంధానం చేస్తే ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగుమం అవుతుందని మంత్రి ఫరూక్ దూరదృష్టి తో ఆలోచించి సంబంధిత అధికారుల చేత ప్రతిపాదన చేయించి, ఆ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ నగర్ – నూనెపల్లె ప్రధాన రహదారి( ఎన్ కే రోడ్డు )లోని కేసీ కెనాల్ కార్యాలయం ఎదురుగా శ్రీరామ థియేటర్ – అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామ కాల్వ పై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి ( డి ఎల్ ఆర్ బి) నిర్మాణం కోసం రూ.3.075 కోట్లు( మూడు కోట్ల, 7 లక్షల 50 వేలు) మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో నంద్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వెనుక వైపు చామకాలువపై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(డి ఎల్ ఆర్ బి ) నిర్మాణంతో ఎన్జీవో కాలనీకి నేరుగా రాకపోకల అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ – నూనెపల్లె ప్రధాన రహదారిలో నుంచి ఎన్జీవో కాలనీకి రెండు మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటి టేక్కే ఏటీఎం సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల మీదుగా దూరదర్శన్ కేంద్రం రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు జరుగుతున్నాయి. రెండవది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ వైపు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లేందుకు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. భారీ వర్షాల సమయంలో చామకాల్వకు ఎగువ నుంచి వరద పోటెత్తితే రామకృష్ణ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న లో– లెవెల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఎస్బిఐ కాలనీ నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురురోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ కి వెళ్లే మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా దృష్టి సారించి డిఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ థియేటర్– అప్సర బార్ మధ్య ప్రస్తుతం ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం పూర్తి అయితే మెయిన్ రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీంతో ఎన్జీవో కాలనీ, పొన్నాపురం కాలనీ మీదుగా విజయ డెయిరీ వరకు వెళ్లేందుకు నేరుగా రాకపోకలకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుసంధానం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని అధికార వర్గాల స్పష్టం చేస్తున్నాయి. మరో పక్క భారీ వర్షాల సమయంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చామకాల్వ లో –లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రభావంతో ఎన్జీవో కాలనీకి రాకపోకలు నిలిచి పోవడం సమస్యకు శాశ్వతంగా చెక్ పడుతుంది. శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో వరదతో రాకపోకలు బంద్ అన్నమాట భవిష్యత్తులో వినపడదు. శ్రీరామ థియేటర్– అప్సర బార్ మధ్య ఉన్న రోడ్డులో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం, అటువైపు నుంచి ప్రస్తుతం ఉన్న మెటల్ రోడ్డును భవిష్యత్తులో బీటీ లేదా సిసి రోడ్డు గా మార్చేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. దీంతో నంద్యాల పట్టణంలో అత్యంత కీలకమైన ప్రాంతంగా ఉన్న ఎన్జీవో ప్రాంతానికి నేరుగా అనుసంధానం ఏర్పడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం అవుతుంది. ×నంద్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం – మంత్రి ఫరూక్నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్గత రహదారుల అనుసంధానం పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఇందులో భాగంగానే ఎన్జీవో కాలనీకి అనుసంధానం కోసం ప్రస్తుతం ఉన్న రెండు మార్గాల్లో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, మూడవ మార్గంను అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాము. శ్రీరామ థియేటర్ వెనుక చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మిస్తే వరదల సమయంలో రాకపోకల బంద్ సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ కూడా నియంత్రించబడుతుంది. శ్రీనివాస నగర్ – నూనెపల్లె ప్రధాన రహదారి నుంచి డిఎల్ ఆర్ బి మీదుగా నేరుగా ఎన్జీవో కాలనీకి వెళ్లి రావచ్చు. చామకాల్వ 2.5 కి. మీ వద్ద డిఎల్ ఆర్ బి నిర్మాణానికి రూ. 3 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగింది. తదుపరి చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం. శాశ్వత ప్రాతిపదికన నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. ×నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.. కేసీ కెనాల్ ఇంజనీర్లుచామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేసీ కెనాల్ డీఈ రవికుమార్,ఏఈ అబ్దుల్ మునాఫ్ వెల్లడించారు. ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల వ్యవధిలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యచరణ అమలు చేయబోతున్నట్లు డిఈ, ఏఈ లు తెలిపారు×

## ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాలి

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే- ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



నందికొట్కూరు, జనవరి 24 (శ్రీచక్ర): భారతీయ ఆచార వ్యవహారాలు ఎంతో గొప్పవని, మన సంస్కృతి సంప్రదాయాల వల్లనే ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత భారతీయులమైన మన అందరిపై ఉన్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిరాజ, డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణం, మహాభారతం, వేంకటేశ్వర మహత్యం భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, అర్చకులు సురేశ్, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళుూరి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, హేమలత, జి.భాస్కర రెడ్డి, శ్రీసాయి విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, ఓంకార్, పుల్లారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, రాముతో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకూడదు

**ప్రసూతి సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి**

**గర్భిణీల ఆరోగ్యంపై పూర్తి దృష్టి సారించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





కర్నూలు , జనవరి 24 (శ్రీచక్ర): జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి వైద్యాధికారుల ను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆగస్ట్ 2025 నుండి జరిగిన ఆరు మాతృ మరణాలపై వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, కుటుంబ సభ్యులతో సమీక్షించారు. మరణాలు ఎలా జరిగాయి అని డాక్టర్లు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించారం మొదటినుండి గర్భిణీ స్త్రీల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆసుపత్రుల లోనే ప్రసవాలు చేయాలని, అజాగ్రత్తగా వ్యవహరించిన వారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఏ ఎన్ ఎం , ఆశా సిబ్బంది గర్భిణీ స్త్రీ ల హీమోగ్లోబిన్ అజాగ్రత్తగా రికార్డు చేస్తే, ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయని, కాబట్టి నిబద్ధతతో గర్భిణీ స్త్రీలను చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్లకు, ఏఎన్ఎం, ఆశాలకు 15 రోజులకు ఒక సారి శిక్షణ తరగతులను నిర్వహించి, మాతృ, శిశు మరణాలు జరగకుండా తగిన డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫరుల్లా , డి పి ఎమ్ ఓ శైలేష్ కుమార్ , ఐసిడిఎస్ పిడి విజయ , జిజిహెచ్ ప్రొఫెసర్లు , అసిస్టెంట్ ప్రొఫెసర్లు , హేమసుందర్ స్టాటిస్టికల్ అధికారి , సంబంధిత ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు , నర్సులు , ఆశా లు , ఏ.ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న 7 గురు వ్యక్తులు అరెస్టు

## 250 గ్రాముల గంజాయి స్వాధీనం- 2 బైక్ లు సీజ్



కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం 87 బృందావన్ నగర్ , 88 నిర్మల్ నగర్ సచివాలయాలకు దగ్గర్లో ఒక పాడు బడిన గది లో గంజాయిని తీసుకుంటున్నారన్న సమాచారంతో రెవిన్యూ సిబ్బంది మరియు పోలీసు వారు కలిసి సదరు రూమ్ కి వెళ్లి చూడగా 7 మంది మగ వ్యక్తులు గంజాయి ని సేవిస్తూ ఉండగా, వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 250 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకొని, వాటిని సేవించడానికి ఉపయోగించిన బాటిల్ ను కూడా స్వాదినం చేసుకున్నారు. సదరు 7 మందిలో గంజాయి సరఫరా చేసిన కొత్తపేట కించెందిన 1) దుర్గా ప్రసాద్ ని, మరియు గంజాయినిసేవిస్తున్న 6 గురు గురు రాఘవేంద్ర నగర్ కి చెందిన 2) ః. కుమార్, ఔఖీ పేట 3) గౌతమ్, బంగారుపేట 4) సత్య ప్రణవ్, జోహారాపురం 5) హర్షవర్ధన్, ఎఖీ కాలనీ 6) సాయి కృష్ణ, గురు రాఘవేంద్ర నగర్ 7) సాయికుమార్ లను అరెస్ట్ చేసి ఈరోజున రిమాండ్ కి తరలించడమైనది. ఈసంధర్బంగాకర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా మాట్లాడుతూ గంజాయి ని దాచి ఉంచిన రెండు మోటార్ సైకిళ్ళు సీజ్ చేయడం తో పాటుగా, వీరికి గంజాయిఎక్కడి నుండి వచ్చిందన్న మూలలపై కూడా విచారణ చేపడతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహాతో పాటు ఎస్సై గోపినాథ్, ఎఎస్సై రామ మునయ్య, క్రైమ్ పార్టీ పోలీసులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మూడు,నాలుగు రోజుల్లో ఎల్ఎల్సి కాలువకు పులికనుమ ప్రాజెక్టు నీరు విడుదల,



పెద్దకడుబూరు, జనవరి, 24 (శ్రీ చక్ర):మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల పరిధిలోని పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, నందవరం, గోనెగండ్ల మండలాల రైతులకు రవి సీజన్లో ప్రస్తుతం వేసుకున్న పంటలన్నీ చేతికొచ్చే సమయంలో పొట్ట దశలో ఉన్న రబీ పంటలను కాపాడుకోవడానికి ఎల్ ఎల్ సి కాలవకు సాగునీరు ఎంతో అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి,నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి, అధికారులతో మాట్లాడి మూడు, నాలుగు రోజుల్లో పులికనుమ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. పులికనుమ ప్రాజెక్టు నీటిని రైతులు అవసరాల మేరకు రవి సీజన్లో వేసిన ప్రస్తుత పంటలను కాపాడుకోవడానికి ఎల్ఎల్సీ కాలువకు సాగునీటిని విడుదల చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం రైతులను కాపాడుకోవడానికి చేతికొచ్చిన పంటలను కాపాడడానికి ఈనెల 28వ తారీఖున సాగునీటి సంఘాల అధ్యక్షులకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యవసర ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇది మా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని ఎల్ఎల్సీ కాల్వ డిసి చైర్మన్, మరియు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతులనుగాని, సాగునీటి సంఘాలను గాని,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను కాని పట్టించుకున్న దాఖలాలు లేవని ఎల్ఎల్సీ కాల్వ డిసి చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. పులికానుమ ప్రాజెక్టు ద్వారా ఎల్ఎల్సీ కాలువకు కోత దశకు వచ్చిన పంటలను కాపాడడానికి సాగునీటిని విడుదల చేసి రైతులు వేసిన పంటలను కాపాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, జల వనరుల శాఖ మంత్రికి,అధికారులకు రైతులన రైతులను కాపాడుతున్నందుకు ఎల్ఎల్సీ కాల్వ డిసి చైర్మన్ రమాకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## స్వచ్ఛాంధ్ర మన జీవన విధానం కావాలి- మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్ . రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం , జనవరి 24,(శ్రీచక్ర) : స్వచ్ఛాంధ్ర మన జీవన విధానం కావాలని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్రం ప్రభుత్వం పిలుపు మేరకు మండల కేంద్రమైన మంత్రాలయం లోని ఎంపిడిఓ నూర్జహాన్ , పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో ప్రజల జీవితాల్లో నిజమైన మార్పుకు బాటలు వేస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి యువకుడికి ఉపాధి,ప్రతి గ్రామానికి ప్రగతి చేరాలన్నదే కూటమి ఆశయమని స్పష్టంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆర్ .లక్ష్మయ్య,జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, ఎల్లెల్సీ వైస్ చైర్మన్ చంద్ర , ఏపిఓ భక్తవచలం, ఎంపీటీసీ వెంకటేశ్, కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మయ్య, మండల సెక్రటరీ నరసింహ మంచాల సొసైటీ డైరెక్టర్ తిమ్మప్ప, క్లస్టర్ ఇన్చార్జ్ పవన్ కుమార్, మంగలి మల్లికార్జున,రఘు, శివ,డేవిడ్, రాజన్న, మేకల నరసింహులు, మండల నాయకులు మరియు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదు..

-ఆదోనిని జిల్లా చేయడానికి అన్ని సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయి
-ఎమ్మిగనూరును జిల్లా కావాలనడం జయ నాగేశ్వర రెడ్డికి తగదు..
-ఆదోని జిల్లా జేఏసి పిలుపు మేరకు బంద్ కు వైఎస్సార్సీపీ సంపూర్ణ మద్దతు..
-మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి





మంత్రాలయం, జనవరి 24,(శ్రీచక్ర) : ఆదోని జిల్లా సాదించేవరకు ఉద్యమం ఆగదని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. రెండో ముంబాయిగా పేరు గాంచిన ఆదోనిని జిల్లా చేయడానికి అన్ని సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని,అభివృద్ధిని ఆమడ దూరంలో ఉన్న పశ్చిమ ప్రాంతమైన ఆదోనిని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదని ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం ఆదోని జిల్లా జేఏసి పిలుపు మేరకు 5 నియోజకవర్గాల బంద్ కు వైఎస్సార్సీపీ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. అందులో భాగంగా మంత్రాలయం నందు చేపట్టిన భారీ ర్యాలీతో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి బయలుదేరి, రాఘవేంద్ర కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,5 నియోజకవర్గాల ప్రజలంతా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటుంటే,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి మాత్రం ఎమ్మిగనూరును జిల్లా కావాలడం సిగ్గుచేటు అని, త్వరలోనే జేఏసీ నాయకులను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారితో భేటీ చేయిస్తామని, జిల్లా అవస్యకతను గూర్చి వివరించడం జరుగుతుందన్నారు. ఆదోని జిల్లా సాధించే వరకు ఉద్యమం ఆగదని ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కంపాడు పురుషోత్తం రెడ్డి, అడ్వకేట్ గురురాజారావు, విశ్వనాథ్ రెడ్డి, మంత్రాలయం సర్పంచ్ భీమయ్య, రామ్మోహన్ రెడ్డి, బెట్టన్ గౌడ్, బొంబాయి శివ, మాధవరం రాజశేఖర్ రెడ్డి, వకెసి రాఘవేంద్రాచారి,కురువ మల్లికార్జున, ఉప సర్పంచ్ పరమేష్ స్వామి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర): పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల మెరుగుదల లక్ష్యంగా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు, మెంటార్ లుగా నియమించబడిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత లో రాష్ట్రంలో కర్నూలు జిల్లాను ముందుకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 72 శాతం పురోగతి సాధించిందని, దీనితో తృప్తి చెందకుండా ఇంకా కష్టపడి, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. వలస వెళ్లిన విద్యార్థులను తిరిగి రప్పించి,హాస్టళ్లలో చేర్పిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకూడదు అనే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఈవో లు, మెంటార్లుగా నియమించిన అధికారులు వారానికి ఒకటి, రెండు సార్లు స్కూళ్లకు వెళ్లి, సమీక్ష చేయాలన్నారు. బలహీన సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, షైనింగ్ స్టార్స్ సంఖ్య మరింత పెరగాలన్నారు..ఏ సబ్జెక్ట్ లో బలహీనంగా ఉంటే, ఆ అంశంపై దృష్టి పెట్టి, విద్యార్థి అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. సబ్జెక్ట్ టీచర్స్ తో మాట్లాడాలన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆదోని మండలంలో 224 మంది విద్యార్థులు అధికంగా గైర్హాజరు అవుతున్నారని, దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కోసిగి, మంత్రాలయం, కౌతాళం, కర్నూలు అర్బన్, కోడుమూరు మండలాల్లో కూడా విద్యార్థుల గైర్హాజరు ఎక్కువగా ఉన్నందున, విద్యార్థుల హాజరును పెంచి, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలన్నారు. పెద్ద కడబూరు మండలం





అన్నింటిలో వెనుకబడి ఉందని, పురోగతి సాధించాలని ఎంఈవో లను ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో షైనింగ్ స్టార్స్ సంఖ్య ఎక్కువగా ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని, అక్కడ అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు అనుసరించాలని సూచించారు. గత పదవ తరగతి ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ పాఠశాలలు 96 శాతం, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవి లు అన్నీ 90 శాతం పైగా ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్లిప్ టెస్టుల మార్కులను ప్రతిరోజు విశ్లేషించి, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై మరుసటి రోజు సంబంధిత ఉపాధ్యాయులతో చర్చలు జరిపి, మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో, రుచిగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే చర్యలుతప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అందరి సమిష్టి కృషితో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లాను ముందు వరుసలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు. ×జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో 90 శాతం ఉత్తీర్ణత రావాలిఇంటర్మీడియట్ విద్యార్థుల 70 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక ధైర్యాన్ని, భరోసాను ఇవ్వడం చాలా ముఖ్యమని కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల వారిని ఆదేశించారు.. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున, కొత్త విషయాల కంటే పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ బాగా చేయించాలన్నారు. చదువు ఒక్కటే కాదు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని వారికి మనం ఉన్నామనే భరోసా ఇవ్వాలన్నారు..విద్యార్థులు కష్టపడి చదివితే విజయం దక్కుతుందన్నారు..గణితం (ఓజీబిష్ట్రబ) వంటి కష్టమైన సబ్జెక్టుల కోసం ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ప్రాక్టీస్ చేయించాలన్నారు. అనంతరం మిడ్ డే మిల్స్ స్టీరింగ్ ఱ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల తల్లితండ్రుల నుండి సానుకూల స్పందనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఈ ఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ డా. లోక్ రాజ్, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ లాలప్ప, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో విదేశీ వాణిజ్యంపై సదస్సు ఎగుమతి ఫైనాన్స్, గ్లోబల్ మార్కెట్ ధోరణులపై చర్చ




శ్రీ సిటీ జనవరి 24(శ్రీ చక్ర)ఆధర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ంఅఅఎ), శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో విదేశీ వాణిజ్యంపై అవగాహన సదస్సు శ్రీసిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల సీనియర్ ఉద్యోగులు, బ్యాంకింగ్ నిపుణులు, వాణిజ్య సలహాదారులు పాల్గొని ఎగుమతి ఫైనాన్స్, నియంత్రణల అనుసరణ, గ్లోబల్ మార్కెట్ ధోరణులపై విస్తృతంగా చర్చించారు. ంఅఅఎ ఉపాధ్యక్షుడు వి.వి.సంపత్ కుమార్ సదస్సు ఉద్దేశ్యాలను వివరించడంతో పాటు అతిథులను పరిచయం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తన ప్రసంగంలో ఎగుమతి ఆధారిత పారిశ్రామిక వృద్ధికి శ్రీసిటీ కీలక కేంద్రంగా మారుతోందని చెప్పారు. శ్రీసిటీ కేవలం ఒక పారిశ్రామిక ప్రాంతం మాత్రమే కాదని, గ్లోబల్ మార్కెట్లకు ప్రవేశ ద్వారం అంటూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పోటీకి ధీటుగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సెమినార్లో పలువురు ప్రముఖ బ్యాంకింగ్ నిపుణులు ప్రసంగించారు. ముత్తూట్ ఫిన్కార్ప్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ వేముల సప్లై చైన్ ఫైనాన్స్పై మాట్లాడగా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజీఎం హర్ప్రీత్ సింగ్ ఎగుమతి ఫైనాన్స్ అంశాలను వివరించారు. అదే బ్యాంక్ ఈ-సీసీబీ విభాగం ఏజీఎం ఆనంద్ ప్రకాష్ ఎగుమతి దిగుమతులకు సంబంధించిన బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన కల్పించారు.ఇచీఎఓ గ్రూప్ డైరెక్టర్ ఆర్.ఆర్.పద్మనాభన్ ఆర్బీఐ నియంత్రణల ఆచరణ గురించి వివరించారు. చార్టర్డ్ అకౌంటెంట్ డా. గోపాల కృష్ణ రాజు విదేశీ వాణిజ్య విధానం, పన్నుల వ్యవస్థపై స్పష్టతనిచ్చారు. ప్రశ్నోత్తరాలు, జ్ఞాపికల ప్రదానం అనంతరం ంఅఅఎ కార్యదర్శి పి.నందగోపాల్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక,



ఎమ్మిగనూరు,జనవరి,24 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగం అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్కు వెళ్తుండగా మార్గమధ్యంలో మహబూబ్నగర్ జిల్లా ముసాపేట (వి) జానంపేట సమీపంలోని జాతీయ రహదారి?44 పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయన భార్య రాధ (36), కుమార్తె లక్ష్మీదుర్గ (8) అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత విషాదకరం. ఈ ప్రమాదంలో బనవాసి బసిరెడ్డి మరియు ఆయన కుమారుడికి స్వల్ప గాయాలు కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారు బనవాసి గ్రామంలోని తమ నివాసానికి చేరుకున్నారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ బనవాసి గ్రామానికి చేరుకొని బనవాసి బసిరెడ్డిని, ఆయన కుమారుడిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి విషాద ఘటనను కుటుంబం ధైర్యంగా ఎదుర్కొని, ఈ కఠిన సమయంలో దేవుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె. శివ ప్రసాద్ ఎమ్మిగనూరు పట్టణ 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,ఎమ్మిగనూరు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి. షరీఫ్ ,జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యస్ యస్ సి స్టడీ మెటీరియల్ పంపిణీ



వరదయ్యపాలెం జనవరి 24(శ్రీ చక్ర) తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం సంతవేలూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి స్టడీ మెటీరియల్ ను ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు శనివారం నాడు పంపిణీ చేశారు. మండలంలోని సంతవేలూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదవయ్య అందించారు, ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులుతో ఉత్తీర్ణత సాధించడానికి ఎస్టీయూ అందించే ఈ మెటీరియల్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎస్టీయూ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షు,ప్రధాన కార్యదర్శిలు పూడి శ్రీనివాసులు, సూరిబాబు, మోతిలాల్, మోహనరావు, దుర్గారావు, వసంత, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ ని కలిసిన డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి.





మార్కాపురం జనవరి 24 ( శ్రీ చక్ర)విజయవాడ× మునిసిపల్ స్టేడియంలో రెండవరోజు జరిగిన “60 వసంతాల ఏకాత్మ మానవదర్శన పునఃస్మరణ” కార్యక్రమం సందర్భంగా, కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు అర్జున్ రామ్ మేఘువాల్ ని అలాగే బీజేపీ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ వినయ్ సహస్రబుద్ధే ని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా అర్జున్‌రామ్‌మేఘువాల్‌ఎంతో క్రమశిక్షణ కలిగిన నాయకుడని అభివర్ణించారు.. ఈ కార్యక్రమంలో వారు ప్రసంగించిన విధానం అద్భుతంగా ఉందని.. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి గురించి వారు చెప్పిన విషయాలు ఎంతో విలువైనవి డాక్టర్ రామచంద్రారెడ్డి తెలిపారు.

## జెండర్, ఆరోగ్యం మరియు పోస్ట్ పైన శిక్షణ కార్యక్రమం



మార్కాపురం జనవరి 24 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా సూర్యా ఫంక్షన్ హాల్ నందు మార్కాపురం జిల్లా లోని 21 మండలాల మండల సమాఖ్య సోషల్ యాక్షన్ కమిటీ మరియు హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం వెలుగు డిఆర్డిఏ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ గ్రూపుల్లో జెండర్ పాయింట్ పర్సన్లు మరియు హెల్త్ పాయింట్ పర్సన్లు ఐడెంటిఫై చేసి వారిచేత గ్రూప్ సభ్యులకు ఆడ ,మగ సమానమనే ఉద్దేశం పైన ,మహిళా చట్టాల పైన, మహిళలకు ఉన్న హెల్ప్ లైన్ నెంబర్స్ పైన అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ పరుశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపైన ఈరోజు పూర్తిస్థాయిలో ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలపడం జరిగింది.ఇందులో డిస్టిక్ రిసోర్స్ పర్సన్ లు గా మార్కాపురం ఏపీఎండి.పిచ్చయ్య పొదిలి ంఖఓ కే.గోపాలకృష్ణ,అర్ధవీడు ఏపీఎం రమేష్ బాబు, చంద్రశేఖరాపురం ఏపీఎం లక్ష్మీనారాయణ, లీగ ల్ కోఆర్డినేటర్ నాగభూషణం, 21 మండలాల నుండి వచ్చిన జెండర్ సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, హెల్త్ సబ్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్.రాష్ట్ర.

### గౌరవసలహాదారుగా పొనుగుపాటి శ్రీనివాసరావు నియామకం



మార్కాపురం జనవరి 24 (శ్రీ చక్ర)మార్కాపురం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ సలహాదారుగా పొనుగుపాటి శ్రీనివాసరావు ను నియమించినట్లు అధ్యకులు దేవలూటి శంకర్ ఈ రోజు ఆయన కృష్ణ జిల్లా పర్యటనలోతెలిపారు..పొనుగుపాటి శ్రీనివాసరావు గత కొన్ని సంవత్సరాలుగా మన రజక కమ్యూనిటీకి చెందినవారికి , మన రజక పేద విద్యార్థిని విద్యార్థులు కు ప్రత్యేక స్కాలర్ షిప్ ప్రతిభ గల ళి మెరిట్ రి వారికి కార్యక్రమాలు చేస్తున్నారు , వివిధ పోటీ పరీక్షలు రాస్తున్న మన రజక విద్యార్థిని , విద్యార్థులకు మంచి గైడెన్స్ ఇస్తూ వారికి చదువు పరంగా సహకారం అందిస్తువస్తున్నారూ శ్రీనివాసరావు మాట్లాడుతు నాకు పెద్ద బాధ్యతను తను అప్పగించిన అధ్యకులు దేవలూటి శంకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. భవిషత్ లో మరిన్ని విద్యా పరమైన మంచి మంచి కార్యక్రమాలు చేస్తాను అని శ్రీనివాస్ తెలిపారు...

# బాలికల ఉన్నత పాఠశాలలో సిసి రోడ్డు ను ప్రారంభించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూల





వరదయ్యపాలెం జనవరి 24(శ్రీ చక్ర)ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజలు స్థానిక నాయకులు విద్యార్థినిలుతిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత, జూనియర్ కళాశాల ఆవరణలో జడ్పీ నిధులతో కొత్తగా నిర్మించిన సిమెంట్ రోడ్డును సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఉదయం 9 గంటలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుఈ సందర్భంగా సత్యవేడు సభ్యులు కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటానని గుర్తు చేశారు.పిల్లలు కూడా తల్లిదండ్రులు కలలను నిజం చేయడం కోసం కష్టపడి చదువుకోవాలన్నారుహెడ్మాస్టర్ మనోహరి మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాలలో మినీ ఆడిటోరియంతో పాటు చుట్టూ సిమెంట్ రోడ్డు నిర్మించడానికి ఎంతో కృషిచేసిన జడ్పి ఫైనల్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ కి మేమంతా రుణపడి ఉంటామని తెలిపారుపాఠశాలలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఆయన చేస్తున్న కృషి సేవాభావాన్ని అభినందించారుత్వరలో జరిగే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారుఅంతకుముందు ఎమ్మెల్యే స్థానిక ప్రజలు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు విద్యార్థినిలు ఉపాధ్యాయ బృందం బాణసంచా వేడుకలు నడుమ ఘన స్వాగతం పలికారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కి జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ పాఠశాల బృందం దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారుఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ డిఇఓ ప్రభాకర్ రాజు ఎంపీడీవో అరుణ ఎంఈఓ లు కోదండ నాయుడు జనార్దన్ రాజు కస్తూరయ్య అగ్రికల్చర్ ఆఫీసర్ శోభరాణి,డిప్యూటీ ఎంపీడీవో డాక్టర్ వేనయ్య, సర్పంచులు కేజీ శారదమ్మ గణేష్ తనయుడు లక్ష్మణ రమేష్ బాబు ధర్మలింగం ఆరుముగం పాఠశాల చైర్మన్ మోహన్ బాబు నాయకులు అచ్చుకట్ల హరి టి సుబ్రమణ్యం మాణిక్యం రెడ్డి డిఎం నరేష్ బాలమురుగన్ కుమార్ మురళిబాలయ్య సుబ్రహ్మణ్యం కే సుధా బాబు నాగయ్య రమేష్ బాబు వందలాదిమంది పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్



మార్కాపురం జనవరి 24 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయాన్ని శనివారం జిల్లా ఎస్పీ సందర్శించారు.మహోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాలరాకపోకలకుఅంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవానికి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సుమారు 350 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో పోలీసులు, ఫైర్ ఇంజన్, అంబులెన్స్ సిబ్బంది ఉంటారని తెలిపారు.ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించామని చెప్పారు. భక్తులు పోలీస్ వారికి సహకరించి, వారి సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అనంతరం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రథోత్సవం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో దేవాలయ పరిసరాలు, రథం వద్ద, ప్రధాన రహదారులు మరియు ప్రవేశ?నిష్క్రమణ మార్గాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని,అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలాచర్యలుతీసుకోవాలన్నారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తతతో,బాధ్యతాయుతంగావ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, కంభం సీఐ మల్లికార్జున రావు, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, త్రిపురాంతకం సీఐ అస్సాం, ఆర్ఐ సీతారామి రెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు గొల్లపాలెం విద్యార్థిని అలేఖ్య.పలువురు అభినందనలు.





కాజులూరు, జనవరి 24( శ్రీచక్ర)గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని వింత అలేఖ్య జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయింది . ఈమేరకు శనివారం పాఠశాల హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీల మణి తెలిపారు.. నవంబర్ 15 నుండి 17 వరకు కడప జిల్లా రైల్వే కోడూరు లో జరిగిన ఎస్ జి ఎఫ్ యు19 బేస్ బాల్ స్టేట్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జనవరి 31 ఫిబ్రవరి 3 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల లో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తుందని పాఠశాల పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికై న సుష్మని శిక్షణ ఇచ్చిన పీడీ లు సునీల్, ఇమ్మాయేల్ రాజ్ ని గ్రామ సర్పంచ్ పి. ప్రసన్న మౌనిక, ఉపసర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, నీటి సంఘ అధ్యక్షులు రామారెడ్డి, చుండ్రు వీర్రాజు చౌదరి, అంగర శ్రీను, తోట కృష్ణ, నున్న కాశీ విశ్వనాధ్, దీవెన మెడికల్స్ వెంకన్న బాబు,పలివెల రాజు, మాత నాగరాజు,సంజీవ్...ఉపాధ్యాయులు గంగరాజు, సురేష్, ధనలక్ష్మి, సాజిదా భాను, నీలిమ తదితరులు అభినందించారు.

## నేడు మున్సిపల్ కార్యాలయం నుంచి సైకిల్ ర్యాలీ



రామచంద్రపురం ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, జనవరి 24( శ్రీచక్ర)ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం 9 గంటలకు రామచంద్రపురం మున్సిపల్ ఆఫీసు నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద మానవహారం ఏర్పాటుచేసి అనంతరం సీనియర్ ఓటర్లకు సన్మానం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.అలాగే నూతన ఓటర్ లకు గుర్తింపు కార్డులు అందజేయడం,రంగవల్లులో పాల్గొన్న మహిళలకు బహుమతి ప్రధానం జరుగునని తెలిపారు.

## ఉత్సాహంగా ఉల్లాసం- మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు







రామచంద్రపురం, జనవరి 24( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో ఎస్ఎంటి జిఎండి మోడరన్ హైస్కూల్ లో శనివారం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ,కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు అదరహో అనిపించాయి. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా మోడరన్ విద్యాసంస్థలలో తమ పిల్లలను చదివిస్తున్న పేరెంట్స్ ని మోడరన్ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ లయన్ జి.వి.రావు , మంగాదేవి దంపతులు ఘనంగా సత్కరించారు.అకాడమిక్ పరీక్షలు, ఆటల పోటీలు, సైన్స్ ప్రాజెక్ట్ లలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు,అకాడమిక్ డైరెక్టర్లు కె. సాయిరాం చౌదరి, ఎ. రమాదేవి,హైస్కూల్ హెచ్. ఎం. ఎం చిట్టిబాబు ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. చంద్రమౌళి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను చాటుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించినట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గది నాలుగు గోడలకు పరిమితం చేయకుండా వారికి మానసిక స్వాంతన చేకూర్చడానికి, ఉల్లాసం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ కోఆర్డినేటర్ వై రాజు,హైస్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# టాబ్లెట్లు వేసుకుంటున్నారా? ఈ ఒక్క పనిమాత్రం చేయొద్దు



ఈ రోజుల్లో టాబ్లెట్లు వేసుకోని వ్యక్తి లేడు అంటే అతిశయోక్తి కాదు. చిన్న తలనొప్పి నుంచి పెద్ద పెద్ద జబ్బుల వరకు దాదాపుగా అందరూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం గుప్పెడు టాబ్లెట్లు వేసుకోవాల్సిందే. మరికొందరైతే చిన్న చిన్న వాటికి కూడా అనవసరంగా టాబ్లెట్లు వేసుకుంటూ అనవసరమైన అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. టాబ్లెట్లు వేసుకునే సమయంలో తీసుకోవాల్సిన పదార్థాలు, తీసుకోకూడని పదార్థాలు ఉన్నాయి. తీసుకోకూడని పదార్థాలు ఏమిటనేది తెలుసుకుందాం. తీసుకోకూడనివి ఆల్కహాల్... ఆల్కహాల్ టాబ్లెట్ల ప్రభావానికి ఆటంకం కలిగిస్తుంది మరియు దుష్ప్రభావాల ప్రమాదాన్ని పెంచుతుంది. కొన్ని సందర్భాల్లో, ఇది ప్రాణాంతకం కావచ్చు. ద్రాక్షరసం... గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్‌లోని కొన్ని పదార్థాలు కొన్ని రకాల టాబ్లెట్ల పనితీరును ప్రభావితం చేస్తాయి, వాటిని ఎక్కువ లేదా తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. పాలు... పాలు కొన్ని రకాల టాబ్లెట్ల శోషణను తగ్గిస్తాయి, వాటిని తక్కువ ప్రభావవంతంగా చేస్తాయి. కొన్ని ఆహారాలు... కొన్ని ఆహారాలు, ముఖ్యంగా కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కొన్ని రకాల టాబ్లెట్లు శోషణను తగ్గిస్తాయి. ఇతర టాబ్లెట్లు... మీరు తీసుకుంటున్న ఇతర టాబ్లెట్ల గురించి మీ డాక్టర్‌కు చెప్పడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని కలయికలు ప్రమాదకరమైనవి కావచ్చు. మెడిసిన్స్ వేసుకోవడానికి అవసరమైన సలహాలను కచ్చితంగా వైద్యులను అడిగి తెలుసుకోవాలి. వారిద్దరి వల్లే నీ జీవితం ఇలా అయింది - సమంత తీసుకోవాల్సినవి నీరు... టాబ్లెట్లు వేసుకోవడానికి నీరు ఉత్తమమైనది. ఇది టాబ్లెట్లను సులభంగా మింగడానికి, కడుపులో కరగడానికి సహాయపడుతుంది. ఆహారం... కొన్ని టాబ్లెట్లను ఆహారంతో తీసుకోవాలని డాక్టర్ సిఫార్సు చేస్తారు. ఇది కడుపులో చికాకును నివారించడానికి సహాయపడుతుంది. పానీయాలు... కొన్ని రకాల టాబ్లెట్లను జ్యూస్ లేదా పాలతో తీసుకోవచ్చు. అయితే దీనిపై వైద్యులతో, ఫార్మసిస్టులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలి. కొన్ని టాబ్లెట్లను ఆహారంతో లేదా తిన్న వెంటనే తీసుకోవాలి. ఇది కడుపులో చికాకును నివారించడానికి, టాబ్లెట్ యొక్క శోషణను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మరికొన్ని టాబ్లెట్లను ఆహారానికి కనీసం ఒక గంట ముందు లేదా రెండు గంటల తర్వాత తీసుకోవాలి. ఇది టాబ్లెట్ యొక్క శోషణను పెంచడానికి సహాయపడుతుంది.

# జుట్టుకు కలర్స్ తెగ వెస్తున్నారా? హెయిర్ కలర్స్ తో ఏం జరుగుతుందంటే!



ప్రస్తుత మన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి వివిధ కారణాలు చిన్న వయసులోనే జుట్టు తెల్లబడిపోతున్న సమస్యతో చాలామంది బాధపడే పరిస్థితి తీసుకు వచ్చింది. ఇక తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న చాలామంది యూత్ రకరకాల హెయిర్ కలర్స్ వేసుకోవడానికి అలవాటు పడుతున్నారు. ఇక మార్కెట్లో యూత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రకరకాల కంపెనీలు మంచి బ్రాండెడ్ హెయిర్ కలర్స్ ను తీసుకు వస్తున్నాయి. హెయిర్ కలర్స్ తో రకరకాల సమస్యలు యువతకు వారికి ఇష్టమైన రకరకాల కలర్స్ ను అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే ఇలా జుట్టుకు రంగులు వేసుకుంటే చూడ్డానికి బానే ఉంటుంది అని యువత ఫీల్ అవుతున్నారు. కానీ తరచూ ఇలా రంగు వేసుకోవడం వల్ల చాలా రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక హెయిర్ కలర్ వేసుకోవడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? హెయిర్ కలర్స్ వేసుకుంటే జుట్టుకు ఇలా నష్టం హెయిర్ కలర్ ఎక్కువగా వాడడం వల్ల జుట్టులో ఉండే న్యాచురల్ ఆయిల్స్ తొలగిపోతాయి. దీనివల్ల జుట్టు పొడిగాను, నిర్జీవంగాను తయారవుతుంది. అటువంటి పరిస్థితుల్లో జుట్టు పెరగదు. జుట్టు రాలిపోయే సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇక హెయిర్ కలర్స్ ఎక్కువగా వేసుకునే వారికి జుట్టుకు సంబంధించి క్యూటికల్స్ దెబ్బతింటాయి. జుట్టు సగంలో తెగిపోయే అవకాశం ఉంటుంది. జుట్టు నిర్జీవంగా మారిపోతుంది. హెయిర్ కలర్స్ కెమికల్స్ తో అలెర్జీలు మార్కెట్లో దొరికే రకరకాల హెయిర్ కలర్స్ లో కెమికల్స్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ కెమికల్స్ కొంతమంది శరీరానికి పడకపోవచ్చు దీనివల్ల వారికి చిరాకు, దురద, చర్మం ఎర్రగా మారడం, అలర్జీలు రావడం, వాపు రావడం వంటి సమస్యలు వస్తాయి. కనుక హెయిర్ కలర్స్ వేసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చర్మానికి సంబంధించిన ఏవైనా అలర్జీలు ఫీల్ అయితే వెంటనే డెర్మటాలజిస్ట్ ను సంప్రదించాలి. మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి 5 హెయిర్ కలర్స్ తో క్యాన్సర్ ముప్పు హెయిర్ కలర్స్ లో అమోనియా అనే కెమికల్ ను ఉపయోగిస్తారు. దీని వల్ల కొందరిలో శ్వాస తీసుకోవడం వల్ల ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఇక అంతే కాదు దీర్ఘకాలంగా హెయిర్ కలర్లను వేసుకోవడం కారణంగా కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెయిర్ కలర్స్ ఉపయోగించేవారు ఈ విషయంలో ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి డెర్మటాలజిస్టుల సూచనల మేరకే హెయిర్ కలర్స్ ఉపయోగిస్తే మంచిదని చెబుతున్నారు.

# నిద్రలో రొమాన్స్ కలలు ఎందుకు వస్తాయి?

మనం నిద్రిస్తున్నప్పుడు మన మనస్సు అనేక రకాలైన కలలను సృష్టిస్తుంది. వీటిలో రోమాంటిక్ కలలు కూడా ఒకటి. ప్రేమ, ఆకర్షణ, అనుబంధం వంటి అంశాలతో కూడిన ఈ కలలు మనల్ని ఉత్తేజపరుస్తాయి లేదా కలవరపరుస్తాయి. కానీ, ఈ కలలు ఎందుకు వస్తాయి? ఈ ప్రశ్నకు సమాధానం కనుగొనడానికి మనం మన మెదడు పనితీరు , మనస్తత్వశాస్త్రం వైపు చూడాలి. మెదడు – కలలు: నిద్రిస్తున్నప్పుడు మన మెదడు వివిధ దశల గుండా వెళుతుంది. రోమాంటిక్ కలలు ఎక్కువగా నిద్ర దశలో వస్తాయి. ఈ దశలో మన మెదడు చాలా చురుకుగా ఉంటుంది . మనం స్పష్టమైన కలలు కనడం మొదలుపెడతాము. రెమ్ నిద్ర దశలో మన మెదడులోని వివిధ భాగాలు ఒకదానితో ఒకటి సంకర్షణ చేస్తాయి. ఈ సంకర్షణ ఫలితంగా మనం రోజంతా చూసిన దృశ్యాలు, విన్న శబ్దాలు, అనుభవించిన భావనలు కలల రూపంలో మన ముందు ప్రత్యక్షమవుతాయి. ంవెనక్కి రప్పిస్తారా? తరిమేయమంటారా? మోడీకి ట్రంప్ ఫోన్ కాల్ వార్నింగ్..! మనస్తత్వశాస్త్రం– రోమాంటిక్ కలలు: మన జీవితంలో మనకు కావలసినవి లేదా అనుభవించాలనుకునేవి పూర్తిగా లభించకపోతే, ఆ కోరికలు మన కలల్లో ప్రతిబింబిస్తాయి. సాధారణంగా ప్రేమను కోరుకునే ఒక వ్యక్తి తరచుగా రోమాంటిక్ కలలు కనవచ్చు. కొన్నిసార్లు రోమాంటిక్ కలలు మన భయాలు , ఆందోళనలను ప్రతిబింబిస్తాయి. ఒక సంబంధంలో విఫలమయ్యే భయం ఉన్న వ్యక్తి రోమాంటిక్ సంబంధం విచ్ఛిన్నమయ్యే కలలు కనవచ్చు. రోమాంటిక్ కలలు మనకు దినచర్య జీవితం నుండి విరామం ఇస్తాయి. మనం రోజంతా ఎదుర్కొనే ఒత్తిడి , సమస్యల నుండి మన మనస్సును దూరం చేసుకోవడానికి ఈ కలలు సహాయపడతాయి.కొన్నిసార్లు రోమాంటిక్ కలలు మన సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయి. కవులు, రచయితలు మరియు కళాకారులు తమ కలల నుండి ప్రేరణ పొందుతారు.


# జుట్టు పెరుగుదలను అడ్డుకుంటున్న ఈ ఆహారాలతో జాగ్రత్త!



చాలామంది తమ జుట్టు పెరగడం లేదని తమ జుట్టు ఆరోగ్యంగా లేదని బాధపడుతూ ఉంటారు. అటువంటి వారు జుట్టు పెరగడానికి తీసుకునే ఆహారాలను గురించి తెలుసుకొని వాటిని తింటే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. మన జుట్టుకు కూడా పోషకాలు కావాలి. ఆ పోషకాలు ఏ ఆహారంలో ఉంటాయో తెలుసుకొని కచ్చితంగా తినాలి. అప్పుడే మన జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. జుట్టు పెరుగుదలను నిరోధించే ఆహారాలు ఇదే సమయంలో జుట్టు పెరగడానికి తినాల్సిన ఆహార పదార్థాలను తెలుసుకోవడమే కాకుండా మన జుట్టు పెరుగుదలను అడ్డుకుంటున్న ఆహారాల గురించి కూడా మనం తెలుసుకోవాలి.మన జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీసి మన జుట్టు పెరుగుదలను అడ్డుకునే అనేక ఆహారాలు ఉంటాయి. కొన్ని రకాల చెత్త ఆహారాలు మీ జుట్టు రాలిపోయేలా చేస్తాయి. జుట్టు పెరుగుదలను అడ్డుకుంటాయి. అటువంటి వాటిలో ముఖ్యంగా చెప్పవలసింది ఎక్కువగా స్వీట్లు, కేకులు తినడం. జీవితంలో అతన్ని ఎప్పటికీ వదులుకోను: సమంత షాకింగ్ కామెంట్స్ ఇవి తింటున్నారా? మీ జుట్టు రాలిపోవటం పక్కా చక్కెరతో తయారు చేసిన ఆహారాలను తింటే జుట్టు త్వరగా రాలిపోతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది హార్మోన్లలో అసమతుల్యతకు కారణం అవుతుంది. జుట్టు రాలిపోవడానికి దోహదం చేస్తుంది. అధికంగా చక్కెర ఉన్న ఆహారాలు తీసుకోవడం జుట్టుకుదుళ్ళను దెబ్బతీస్తుంది. ఇవి తింటే జుట్టు పెరగటం కష్టమే ఇక వేపుళ్ళు.. కొంతమంది డీప్ ఫ్రై చేసిన ఆహారాలను ఎక్కువగా తింటారు. డీప్ ఫ్రై చేసిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్, అనారోగ్య కరమైన నూనెలు ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తాయి. విపరీతంగా ఉప్పు వేసిన ఆహారాలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఉప్పు ఎక్కువగా తినడం గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఉప్పు ఎక్కువగా తినడం జుట్టు సమస్యలకు కూడా కారణం అవుతుంది. ఇవి తింటే చుండ్రు సమస్యతో జుట్టు రాలిపోతుంది అధికంగా ఉప్పు తీసుకోవడంతో డిహైడ్రేషన్ సమస్య వస్తుంది. ఇది మన జుట్టుకుదుళ్ళ సహజ నూనెలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఫలితంగా జుట్టు పొడిబారిపోయి రాలిపోతుంది. జుట్టు పెరగకుండా నిరోధించే ఆహారాలలో పాల ఉత్పత్తులు ఒకటి. పాలు కొన్నిసార్లు మన జుట్టు నూనె ఉత్పత్తిని పెంచి చుండ్రు సమస్యకు మొటిమల సమస్యకు కారణం అవుతాయి. "పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!" జుట్టు ఆరోగ్యం కోసం వీటిని తినేటప్పుడు జాగ్రత్త జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే వాటిలో పాలు కూడా ఒకటి కాబట్టి పాల పదార్థాలు జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. హై మెర్క్యూరీ ఫిష్.. ట్యూనా, స్వోర్డ్ ఫిష్, మాకేరేల్ వంటి కొన్ని చేపలలో అధిక స్థాయిలో మెర్క్యురీ ఉంటుంది. ఇక ఈ చేపలను తినడం వల్ల ఇది జుట్టు రాలడానికి కారణం అవుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఈ ఆహారాల విషయంలో జాగ్రత్తగా ఉండండి.

# ప్రెగ్నెన్సీ మహిళల్లో విటమిన్ సి తక్కువగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?

విటమిన్ సి మన శరీరానికి చాలా ముఖ్యమైన ఒక విటమిన్. ఇది అనేక శారీరక ప్రక్రియలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, విటమిన్ సి లోపం గర్భధారణను ప్రభావితం చేస్తుందా అనే ప్రశ్న చాలా మందిలో ఉంటుంది.విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి చాలా ముఖ్యం. కొల్లాజెన్ చర్మం, ఎముకలు, మృదులాస్థులు మరియు రక్త నాళాలకు బలం ఇస్తుంది. విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తుంది.ఇనుము శరీరంలోకి సరిగ్గా శోషణ కావడానికి విటమిన్ సి సహాయపడుతుంది. ఇనుము రక్తహీనతను నివారిస్తుంది.విటమిన్ సి శరీరంలోని కణాలను నష్టం నుండి రక్షించే ఒక శక్తివంతమైన ఆక్సీకరణ నిరోధకం.కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గడం వల్ల చిన్న గాయాల నుండి కూడా రక్తస్రావం అవుతుంది.రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వస్తాయి.ఇనుము శోషణ తగ్గడం వల్ల రక్తహీనత వచ్చే ప్రమాదం ఉంటుంది. 7 నెలల జీతం ఇస్తాం.. రిజైన్ చేయండి.. ట్రంప్ హెచ్చరిక గర్భధారణపై ప్రభావం: విటమిన్ సి లోపం కారణంగా గర్భస్రావం అయ్యే అవకాశం ఉంది.పిండం సరిగ్గా పెరగకపోవడం.ప్రసవ సమయంలో రక్తస్రావం వంటి సమస్యలు ఎదురవుతాయి.అయితే, విటమిన్ సి లోపం మాత్రమే గర్భధారణ సమస్యలకు కారణం కాదు. ఇతర పోషకాల లోపం, హార్మోన్ల అసమతుల్యత, జన్యుపరమైన కారణాలు వంటి అనేక కారణాలు కూడా ఉండవచ్చు.గర్భధారణ సమయంలో విటమిన్ సి అవసరం మరింత పెరుగుతుంది. ఎందుకంటే గర్భంలో పెరుగుతున్న శిశువుకు కూడా విటమిన్ సి అవసరం.విటమిన్ సి గర్భధారణకు చాలా ముఖ్యమైన పోషకం. అయితే, విటమిన్ సి లోపం మాత్రమే గర్భధారణ సమస్యలకు కారణం కాదు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, డాక్టర్ సలహా మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా విటమిన్ సి లోపాన్ని నివారించవచ్చు.



# స్పోర్ట్స్ న్యూస్

## కివీస్ ఆటగాళ్ల చేతులకు నల్ల రిబ్బన్లు.. కారణమేంటి?

ఎఔఆ లబ ఔజి: భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఓ ఆసక్తికర దృశ్యం కనిపించింది. కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ సహా జట్టు సభ్యులందరూ నల్ల రిబ్బన్లు ధరించి బరిలోకి దిగారు. సాధారణంగా ఎవరైనా ప్రముఖులు మరణించినప్పుడు లేదా ఏదైనా విచారకర సంఘటన జరిగినప్పుడు క్రికెటర్లు ఇలా చేస్తుంటారు. అయితే ఈ సారి న్యూజిలాండ్ ఆటగాళ్లు తమ మాతృభూమిలో ప్రకృతి వైపరీత్యాల వల్ల కోల్పోయిన వారి కోసం ఈ గౌరవ సూచకమైన పని చేశారు.న్యూజిలాండ్‌లోని దక్షిణ ద్వీపకల్పంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల ఆ దేశం అతలాకుతలమైంది. మౌంట్ మాంగనుయ్ విషాదం: జనవరి 22 (గురువారం) నాడు మౌంట్ మాంగనుయ్ సమీపంలోని ఓ క్యాంప్‌సైట్‌పై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా.. చాలామంది గాయపడ్డారు.తౌరంగ నగరంలో కేవలం 30 గంటల్లోనే 295 మిల్లీమీటర్ల రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. దీనివల్ల నివాస గృహాలు, పంట పొలాలు నీట మునిగాయి. అక్కడి పరిస్థితులను చూస్తుంటే ఒక 'యుద్ధ క్షేత్రం'లా కనిపిస్తోందని న్యూజిలాండ్ అత్యవసర సేవల మంత్రి మార్క్ మిచెల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐదు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు.తమ దేశ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు సంఘీభావంగా.. మరణించిన వారికి నివాళిగా న్యూజిలాండ్ క్రికెటర్లు ఈ నల్ల రిబ్బన్లను ధరించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందే గ్లెన్ ఫిలిప్స్ వంటి ఆటగాళ్లు తమ తోటి సహచరులకు ఈ బ్యాండ్లను కడుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ ఉద్వేగభరిత వాతావరణంలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసి 208 పరుగులు చేసింది. కెప్టెన్ సాంట్నర్ (47), రచిన్ రవీంద్ర (44) రాణించారు. అయితే భారత్ తరపున ఇషాన్ కిషన్(76), సూర్యకుమార్ యాదవ్(82) విధ్వంసం సృష్టించడంతో కివీస్ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసింది. కెప్టెన్ మిచెల్ సాంట్నర్(27 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్), రచిన్ రవీంద్ర(26 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 44) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/35) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తీ, శివమ్ దూబే తలో వికెట్ తీసారు.వికెట్లకు 209 పరుగులు చేసి 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. ఓపెనర్లు సంజూ శాంసన్(6), అభిషేక్ శర్మ(0) విఫలమైనా.. ఇషాన్ కిషన్, సూర్య, శివమ్ దూబే(18 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 35 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకోబ్ డఫీ, ఇష్ సోధీ తలో వికెట్ తీసారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. మూడో టీ20 ఆదివారం గౌహతి వేదికగా జరగనుంది.



## అలా చేయడం బౌలర్ల కెరీర్‌కే ప్రమాదం: అశ్విన్ సంచలన వ్యాఖ్యలు

న్యూజిలాండ్ జట్టుతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో భారత అద్భుత విజయం సాధించినప్పటికీ.. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం బౌలర్లకు శాపంగా మారిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. మ్యాచ్‌ల సమయాలను మార్చాల్సిన అవసరం ఉందని సూచించారు. రెండో టీ20లో భారత్ విజయాన్ని అభినందిస్తూనే.. బౌలర్లకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రెండో ఇన్నింగ్స్‌లో మంచు కురవడం వల్ల బంతిని గ్రిప్ చేయడం బౌలర్లకు అసాధ్యంగా మారుతోందని రవిచంద్రన్ అశ్విన అన్నారు. "ఓ బౌలర్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమై.. మూడో మ్యాచ్‌లో ఇటువంటి మంచు పరిస్థితుల్లో బౌలింగ్ చేసి పరుగులు ఇస్తే.. అతని కెరీర్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఇది బౌలర్ల పట్ల అన్యాయం'' అని అశ్విన్ పేర్కొన్నారు.మంచు ప్రభావం నుంచి ఆటను కాపాడుకోవడానికి రవిచంద్రన్ అశ్విన్ కొన్ని కీలక సూచనలు చేశారు. మంచు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మ్యాచ్‌లను మధ్యాహ్నం పూట నిర్వహించడం ఉత్తమమని సూచించారు. మంచు ప్రభావం తక్కువగా ఉండే మైదానాలను ఎంచుకోవాలని చెప్పారు. మంచు వల్ల బౌలర్ల నైపుణ్యానికి ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేవలం టాస్ గెలిచిన జట్టుకే అడ్వాంటేజ్ ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.భారత్ ఆతిథ్యమివ్వనున్న టీ20 వరల్డ్ కప్ 2026 గురించి అశ్విన్ హెచ్చరించారు. "వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీ ఫలితాలను 'మంచు' శాసించకూడదు. అక్కడ ఆటగాళ్ల నైపుణ్యానికే ప్రాధాన్యత ఉండాలి కానీ, వాతావరణ పరిస్థితులకు కాదు. ఐసీసీ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని కోరారు. ఈ కష్ట పరిస్థితుల్లో కూడా 2 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ ప్రదర్శనను, అలాగే ఇషాన్ కిషన్ (76), సూర్యకుమార్ యాదవ్ (82×) విధ్వంసకర బ్యాటింగ్‌ను అశ్విన్ కొనియాడారు.




## పెళ్లిరోజే పలాశ్ వేరే అమ్మాయితో బెడ్‌పై దొరికాడు.. స్మృతి మంధాన పెళ్లి రద్దుపై కీలక విషయాలు వెలుగులోకి!

భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దుకు సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. పలాశ్ ముచ్చల్ మోసం చేయడంతోనే స్మృతి పెళ్లిని క్యాన్సిల్ చేసుకుందని కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారానికి ఊతమిచ్చేలా ఆమె ఫ్రెండ్, నటుడు విద్యాన్ మానే కీలక విషయాలను వెల్లడించారు. ఈ మేరకు మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీస్ స్టేషన్‌లో పలాశ్ ముచ్చల్‌పై ఫిర్యాదు కూడా చేశారు. విడుదల కాని ఓ సినిమాకు పెట్టుబడి పేరుతో పలాశ్ తనను రూ.40లక్షలు మోసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు."2025 నవంబర్ 23 జరిగిన పెళ్లి వేడుకలకు నేను వెళ్లా. ఆ సమయంలో వేరే యువతితో బెడ్‌పై ఉండగా పలాశ్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అది చాలా భయంకరమైన సన్నివేశం. అది చూసిన మహిళా క్రికెటర్లు పలాశ్‌ను కొట్టారు. అతని ఫ్యామిలీ మొత్తం మోసగాళ్లే (చిండీచోర్). పెళ్లి తర్వాత పలాశ్ అతను సాంగ్లీలో స్థిరపడతాడని అనుకున్నా. కానీ అంతా తలకిందులైంది." అని ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాన్ మానే వెల్లడించారు. విద్యాన్ మానే స్మృతి మంధానకు చిన్ననాటి స్నేహితుడు. మంధాన కుటుంబం ద్వారానే అతనికి పలాశ్‌తో పరిచయం ఏర్పడింది.స్మృతి మంధాన ? పలాశ్ ముచ్చల్ వివాహం గతేడాది నవంబర్ 23న వివాహం జరగాల్సి ఉంది. కానీ అదే రోజు స్మృతి మంధాన తండ్రి అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆ రోజు జరగాల్సిన పెళ్లి వాయిదా పడింది. అప్పట్లో రెండు కుటుంబాల్లో అనారోగ్య సమస్యలే పెళ్లి వాయిదాకు కారణమని మీడియాకు వెల్లడించారు. కానీ పలాశ్ మోసం చేయడంతోనే స్మృతి మంధాన పెళ్లి క్యాన్సిల్ చేసుకుందని సోషల్‌మీడియాలో ప్రచారం జరిగింది. కానీ దీనిపై ఇరు కుటుంబాలు స్పందించలేదు. ఇలాంటి సమయంలో స్మృతి ఫ్రెండ్ విద్యాన్ మానే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.ఇదిలా ఉండగా.. విద్యాన్ మానే చేసిన ఆరోపణలను పలాశ్ ముచ్చల్ తరఫు న్యాయవాది శ్రేయాంశ్ మిథారే తీవ్రంగా ఖండించారు. ఆయన చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. " పలాశ్‌కు విద్యాన్ మానే డబ్బులు ఇచ్చినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవు. చెక్ లేదా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ వంటి వివరాలేవి లేవు. మరో యువతితో పలాశ్ పట్టుబడ్డాడు అన్న ఆరోపణలకు ఆధారాలేంటి? విద్యాన్ మానే ఎవరో కూడా మాకు తెలియదు. స్మృతి తండ్రి శ్రీనివాస్ ద్వారా మాత్రమే అతడిని కలిశాం. పెళ్లి క్యాన్సిల్ అయిన తర్వాతే అతడు బయటకు రావడం అనుమానాస్పదంగా ఉంది. " అని తెలిపారు. దీనిపై కోర్టులోనే తేల్చుకుంటామని స్పష్టం చేశారు.



## అండర్ 19 వన్డే వరల్డ్ కప్: మూడు వికెట్లు కోల్పోయిన కివీస్



బులవాయో: అండర్ 19 వన్డే వరల్డ్ కప్‌లో భాగంగా భారత్-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో కివీస్ 7.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 17 పరుగులతో ఆటను కొనసాగుతుంది. వర్షం కురవడంతో మ్యాచ్ ను నిలిపివేశారు. కివీస్ బ్యాట్స్‌మెన్లు అర్యన్ మన్ (5), హుగో బోగు(4), టామ్ జోన్స్(2) పరుగులు చేసి ఔటయ్యారు. ప్రస్తుతం క్రీజులో స్నేహిత్ రెడ్డి(6), మార్కో అల్పే(0) పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. టీమిండియా బౌలర్లలో ఆర్ఎస్ అంబ్రిష్ రెండు వికెట్లు తీయగా హెనీల్ పటేల్ ఒక వికెట్ తీశాడు. ఈ ఇప్పటికే యుఎస్ఎ, బంగ్లాదేశ్‌పై భారత జట్టు గెలిచి నాలుగు పాయింట్లతో గ్రూప్-బిలో టీమిండియా తొలి స్థానంలో ఉంది. నాంపల్లి లో భారీ అగ్నిప్రమాదం భారత జట్టు: వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే (సి), వేదాంత్ త్రివేది, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు (వాక్), ఆరోన్ జార్జ్, కనిష్క్ చౌహాన్, మరిన్ని కనుగొనండి తెలంగాణ సంస్కృతి ఉత్సవాలు వ్యాపార వార్తల సబ్‌స్క్రిప్షన్ వార్తాపత్రికా చందా జ్యోతిష్య సేవలు గిరిజన కళాకృతులు టెక్ ట్రెండ్స్ లైఫ్ స్టైల్ జాతీయ వార్తలు వార్తాపత్రికా కంటెంట్ ఆన్‌లైన్ వార్తలు ఆర్ఎస్ అంబరీష్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, మొహమ్మద్ ఈనాన్ న్యూజిలాండ్ జట్టు: ఆర్యన్ మన్, హ్యూగో బోగ్, టామ్ జోన్స్ (సి), స్నేహిత్ రెడ్డి, మార్కో అల్పే (వికెట్ కీపర్), జాకబ్ కాటర్, జస్కరన్ సంధు, కల్లమ్ సామ్సన్, ఫ్లిన్ మోరీ, సెల్విన్ సంజయ్, మాసన్ క్లార్క్

## మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..ఈసారి ఏకంగా టీవీ కామెంటేటర్ మీదే యుద్ధం ప్రకటించాడా ?


టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్‌తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. "రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది'' అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు.మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు.ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.



## రాయ్‌పూర్ టీ20లో భారత్ ఊచకోత..ఒకే మ్యాచ్‌లో 5 ప్రపంచ రికార్డులు గల్లంతు

రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేశింది. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ బ్యాట్‌లతో విరుచుకుపడటంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు ఏకంగా ఐదు భారీ రికార్డులు బద్దలయ్యాయి. కివీస్ బౌలర్లు చుక్కలు చూడగా, భారత బ్యాటర్లు చరిత్ర తిరగరాశారు.భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో ఊచకోత కోశాడు. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, టీ20ల్లో న్యూజిలాండ్‌పై అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన భారత ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. సరిగ్గా 48 గంటల క్రితమే అభిషేక్ శర్మ (22 బంతుల్లో 50) నెలకొల్పిన రికార్డును ఇషాన్ చెరిపేయడం విశేషం.సాధారణంగా పవర్ ప్లేలో ఓపెనర్లు మాత్రమే హాఫ్ సెంచరీలు సాధిస్తుంటారు. కానీ ఈ మ్యాచ్‌లో సంజు శాంసన్ త్వరగా అవుట్ కావడంతో వన్ డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, పవర్ ప్లే ముగిసేలోపే తన యాభై పరుగులు పూర్తి చేశాడు. తద్వారా పవర్ ప్లేలో హాఫ్ సెంచరీ బాదిన తొలి నాన్ ఓపెనర్ భారత బ్యాటర్‌గా ఇషాన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో (ఫుల్ మెంబర్ జట్ల మధ్య) 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. 209 పరుగుల లక్ష్యాన్ని 28 బంతులు మిగిలి ఉండగానే టీమ్ ఇండియా పూర్తి చేసింది. గతంలో పాకిస్థాన్ (24 బంతులు మిగిలి ఉండగా 205 రన్స్ ఛేజ్) పేరిట ఉన్న రికార్డును భారత్ బద్దలు కొట్టింది.న్యూజిలాండ్ బౌలర్ జాక్ ఫౌల్క్స్ కు ఈ మ్యాచ్ ఒక పీడకల. కేవలం 3 ఓవర్లలోనే 67 పరుగులు సమర్పించుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో ఒక కివీస్ బౌలర్ ఒకే మ్యాచ్‌లో ఇన్ని పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి. 2018లో బెన్ వీలర్ (64 పరుగులు) పేరిట ఉన్న చెత్త రికార్డును ఫౌల్క్స్ తన ఖాతాలో వేసుకున్నాడు.భారత పేసర్ అర్షదీప్ సింగ్ కూడా ఒక అవాంఛనీయ రికార్డును మూటగట్టుకున్నాడు. మ్యాచ్‌లోని తొలి ఓవర్‌లోనే 18 పరుగులు ఇచ్చి, టీ20ల్లో మొదటి ఓవర్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన భారత బౌలర్‌గా నిలిచాడు. గతంలో 2022లో ఐర్లాండ్ ప్లేయర్ పాల్ స్టిర్లింగ్ భారత బౌలర్‌పై 18 పరుగులు రాబట్టగా, ఇప్పుడు అర్షదీప్ ఆ రికార్డును సమం చేశాడు.






# హిట్స్ లో రాజమౌళిలా..డిస్ట్రిబ్యూటర్స్ లో పూరిలా!



హిట్ మెషిన్ అనీల్ రావిపూడిని దర్శకధీరదు రాజమౌళితో పోల్చుతున్నారు. రాజమౌళి తరహాలో ఇంత వరకూ ఒక్క వైఫల్యం కూడా అనీల్ ఖాతాలో లేదు. దర్శకత్వం వహించిన తొమ్మిది సినిమాలు మంచి విజయం సాధించినవే. అందులో రెండు సినిమాలు కలిపి 600 కోట్లకుపైగా వసూళు సాధించినవే. మిగిలిన సినిమాలు 100 కోట్ల వసూళ్లు సాధించినవి నాలుగు చిత్రాల వరకూ ఉన్నాయి. రాజమౌళి తో సినిమా అంటే నిర్మాతకు వందల కోట్లు ఖర్చు అవుతుంది. పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న కథలు తెరకెక్కిస్తారు కాబట్టి ఆ మాత్రం ఖర్చు తప్పదు. కానీ అనీల్ సినిమాలు 50 కోట్లలోనే పూర్తి చేసి వందల కోట్ల లాభాలు చూపించడం మాత్రం అతడికే చెల్లింది. రీజనల్ సినిమా కావాలంటే అనీల్ తో..పాన్ ఇండియా విజయం కావాలంటే రాజమైళితోనూ ముందుకెళ్తే సరి. ఇలా ఇద్దరి మధ్య పోలిక పర్ఫెక్ట్. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ లోనూ అనీల్ అంటే ఓ బ్రాండ్. అతడి పేరు మీదనే బిజినెస్ అయిపోతుంది. అనీల్ సినిమా అంటే పంపిణీ వర్గాల్లో ఓ భరోసా. అనిల్ సినిమాలు కొంటే మంచి లాభాలు పొందొచ్చు అన్నది అందరి అభిప్రాయం. సాధారణంగా డిస్ట్రిబ్యూటర్స్ డైరెక్టర్న్ నమ్మడం చాలా కష్టమైన పని. హీరో ఇమేజ్ ఆధారంగా సినిమాలు కొంటుంటారు. కానీ డైరెక్టర్ని నమ్మి కొంటే ఊహించని లాభాలు చూడొచ్చు? అన్న భరోసా తొలుత కల్పించింది పూరి జగన్నాధ్. పూరి ఫాంలో ఉన్నంత కాలం డిస్ట్రిబ్యూటర్స్ పూరి అనే బ్రాండ్ చూసే కొనేసేవారు. అందులో హీరో ఎవరు? అన్నది ఆలోచన లేకుండా ముందుకెళ్లేవారు. అప్పటికే ఇండస్ట్రీలో చాలా మంది సక్సస్ ఫుల్ దర్శకులున్నారు. కానీ ఏ డైరెక్టర్ ఇవ్వని నమ్మకాన్ని పూరి ఇచ్చాడు. అందుకే పూరి డిస్ట్రిబ్యూటర్స్ లో ఓ బ్రాండ్ అయ్యాడు. కానీ వరుస వైఫల్యాలు అతడిపై నమ్మకాన్ని కోల్పోయేలా చేసాయి. పూరి స్థానంలో ఇప్పుడు అనీల్ రావిపూడి సినిమాలు పంపిణీదారులకు ఆ నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. అనీల్ తెరకెక్కించిన తొమ్మిది సినిమాలు మంచి వసూళ్లను రాబట్టినవే. పైగా ఆ సినిమాల బడ్జెట్ ని మించి రెండింతలు అధిక లాభాలు తెచ్చి పెట్టాయి. అనీల్ రావిపూడి 10వ సినిమా త్వరలో మొదలవుతుంది. అందులో హీరో ఎవరు? అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ఇప్పటికే స్టోరీ లైన్ లాక్ అయింది. అదీ తనకు బాగా కలిసొచ్చిన వైజాగ్ వెళ్లే మార్గంలో లైన్ తట్టడం విశేషం. స్టోరీ కూడా అదే వైజాగ్ పార్క్ హోటల్ బీచ్ ముందు రెడీ అవుతుంది. అనీల్ రాసిన పాత్రకు ఏ హీరో సెట్ అయితే ఆ హీరోతో ముందుకెళ్తాడు.

# సంక్రాంతి సీజన్.. సక్సెస్ లోనే డ్యామేజ్ జరిగిందా?




సంక్రాంతి.. టాలీవుడ్ కు అతిపెద్ద మూవీ సీజన్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. కచ్చితంగా ఆ టైమ్ లో ఆడియన్స్ ఫ్యామిలీలతో థియేటర్స్ కు తరలివస్తారు. దాదాపు అన్ని సినిమాలు కంప్లీట్ చేయాలనుకుంటారు. అయితే ఈసారి ఐదు స్ట్రయిట్ తెలుగు చిత్రాలు రిలీజ్ అయ్యాయి. రాజా సాబ్, మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి, భర్త మహాశయులకు విజ్ఞప్తి, అనగనగా ఒక రాజు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. రాజా సాబ్ తో సంక్రాంతి సందడి మొదలు కాగా.. ఆ తర్వాత వరుసగా సినిమాలు థియేటర్స్ లోకి వచ్చాయి. అయితే ఐదింటిలో మన శంకర వరప్రసాద్ గారు, నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు సినిమాలు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సంక్రాంతి సీజన్ కు తగ్గట్టు సినిమాలుగా నిలిచి.. థియేటర్స్ కు పెద్ద ఎత్తున సినీ ప్రియులను రప్పించాయి. ప్రభాస్ రాజా సాబ్ తోపాటు రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు యావరేజ్ గా నిలిచాయి. అదే సమయంలో మూడు సినిమాలకు హిట్ టాక్ వచ్చినప్పటికీ.. వసూళ్ల విషయంలో డ్యామేజ్ జరిగినట్లు ఇప్పుడు అంతా సోషల్ మీడియాలో డిస్కస్ చేసుకుంటున్నారు. ఎందుకంటే సంక్రాంతి విండోలో మూడు- నాలుగు సినిమాలకు స్పేస్ ఉంటుంది. కానీ ఈసారి ఐదు రిలీజ్ అయ్యాయి. దీంతో ఆడియన్స్.. ఆయా సినిమాలకు డివైడ్ అయిపోయారు. లేకుండా మూడు హిట్ చిత్రాల వసూళ్లు మరో రేంజ్ లో ఉండేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. దానికి తోడు థియేటర్స్ విషయంలో పెద్ద ఎత్తున ఇబ్బందులు రావడంతో నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి సినిమాలకు పెద్ద దెబ్బ ఎదురైంది. హిట్ టాక్ వచ్చినా.. వసూళ్లపై మాత్రం ఎఫెక్ట్ పడింది. చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు మూవీ కలెక్షన్స్ విషయంలో పెద్దగా ఇబ్బంది రాలేదు. నవీన్, శర్వా చిత్రాల కన్నా ముందే థియేటర్స్ లోకి రావడం, అప్పటికే వచ్చిన రాజా సాబ్ కు మిక్స్ డ్ టాక్ రావడం.. ఆ సినిమాకు కలిసి వచ్చింది. అనేక చోట్ల స్పెషల్ షోలు కూడా వేయడంతో మూవీకి పెద్ద ఎత్తున వసూళ్లు వచ్చాయి. కానీ పోటీ తక్కువ ఉంటే మాత్రం ఇంకా పెరిగేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఏదేమైనా ఇప్పుడు ఒకేసారి ఐదు సినిమాలు రిలీజ్ అవ్వడం వల్ల.. సక్సెస్ దక్కినా వసూళ్ల విషయంలో డ్యామేజ్ జరిగిపోయింది. అందుకే ఒకే సీజన్లో అన్ని చిత్రాలు రిలీజ్ చేయడం కన్నా.. కాస్త చూసుకుని విడుదల చేయడం బెటర్ అంటూ నెటిజన్లు సూచిస్తున్నారు. అదేం కాకుండా.. సంక్రాంతినే క్యాష్ చేసుకోవాలని ప్లాన్ చేసుకుంటే మాత్రం ఇలా వసూళ్ళ పరంగా డ్యామేజ్ జరగడం పక్కాలా ఉంది. మరేం ఫ్యూచర్ లో మేకర్స్ ఏం చేస్తారో చూడాలి.

# హిట్ మెషిన్ తో పని చేసినా కలిసి రాలేదు! సినిమా హిట్ అయిందంటే?

సినిమా హిట్ అయిందంటే? అందులో నటించిన హీరోయిన్లకు మంచి అవకాశాలు వస్తాయి. ట్యాలెంట్ ఉన్నా? లేకపోయినా సక్సెస్ సెంటిమెంట్ తోనైనా అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంటుంది. భవిష్యత్ కాలంలో బిజీ అవ్వడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందులోనూ హిట్ మెషిన్ అనీల్ రావిపూడి సినిమాల్లో భాగమైన హీరోయిన్లు ఇంకెంత బిజీగా ఉంటారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. వందల కోట్ల వసూళ్లు సాధించిన చిత్రాలు ఆయన ఖాతాలో ఉన్నాయంటే? అందులో హీరోయిన్లు క్షణం తీరిక లేకుండా గడుతారు అనుకుంటాం. కానీ ఇక్కడ రియాల్టీ వేరేలా ఉంది. అనీల్ తొలి సినిమా 'పటాస్' తో శ్రుతి శోధీ హీరోయిన్ గా పరిచయమైంది. అమ్మడు అందం, అభినయం గల నాయికే. కానీ ఆ విజయం తర్వాత శ్రుతికి అవకాశాలే రాలేదు. ఓ సినిమాలో స్పెషల్ సాంగ్..మరో సినిమా లో హీరోయిన్ గా నటించిన మాయమైపోయింది. అనీల్ డెరెక్ట్ చేసిన 'సుప్రీమ్' లో రాశీఖన్నా నటించింది. ఈ సినిమా యావరేజ్ గా ఆడింది. రాశీ అప్పటికే పరాజయాల్లో ఉంది. కాబట్టి రాశీఖన్నా విషయంలో అనీల్ సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేదు. అమ్మడు కెరీర్ ఆరంభం నుంచి కూడా ట్యాలెంట్ కంటే? అదృష్టంతోనే అవకాశాలు అందుకుంటోంది అన్నది కాదనలేని నిజం.'రాజా ది గ్రేట్' తర్వాత మెహరీన్ చాలా తెలుగు సినిమాలు చేసింది. కానీ అనీల్ సినిమాలతో వచ్చిన గుర్తింపు మరే సినిమాతో రాలేదు. చివరిగా 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' లో నటించి తెలుగు సినిమాల నుంచి అదృశ్యమైపోయింది. రెండేళ్లగా తమిళ, కన్నడ భాషల్లోనే క నిపిస్తోంది. 'సరిలేరు నీకెవ్వరు'లో రష్మికా మందన్నా నటించింది. ఈ బ్యూటీ అప్పటికే ఫేమస్ అయింది. అనీల్ అందించే సక్సస్ తో ఆమెకు పనిలేదు. తన ట్యాలెంట్ తోనే అప్పటికే బిజీగా ఉంది.అలాగే 'భగవంత్ కేసరి' బ్లాక్ బస్టర్ అయింది. అందులో హీరోయిన్ గా కాజల్ అగర్వాల్ నటించింది. కానీ ఈ విజయం కాలజ్ కి ఏ రకంగానే వర్కౌట్ అవ్వలేదు. కొత్త అవకాశాలు అందుకోవడంలో వెనుకబడింది. అయితే అప్పటికే కాజల్ టాలీవుడ్ లో సక్సస్ ను పీక్స్ లో చూసేసింది. దీంతో మేకర్స్ కూడా ఆమెను లైట్ తీసుకున్నారు. అదే సినిమాలో ఓ ముఖ్య పాత్రలో శ్రీలీల అలరించింది. కానీ ఆ గుర్తింపుతో శ్రీలీల హీరోయిన్ గా గొప్ప అవకాశాలైతే అందుకలేదు. అనీల్ నుంచి బ్లాక్ బస్టర్ అయిన మరో చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'.





# ఫ్యాషన్ కి పర్ఫెక్ట్ మీనింగ్ చెప్పిన బ్యూటీ!

సెలబ్రిటీలు సందర్భాన్ని బట్టి రకరకాల ఫ్యాషన్ శైలిని ఎంచుకుంటారు. హాట్ కోచర్ రెడ్ కార్పెట్ కోసంఅవార్డు ఫంక్షన్లు, ఫిల్మ్ ఫెస్టివల్స్ లేదా మెట్ గాలా వంటి వేడుకల్లో సెలబ్రిటీలు ఖచ్చితంగా హాట్ కోచర్ దుస్తులనే ధరిస్తారు. ప్రపంచ ప్రసిద్ధ డిజైనర్లు మనీష్ మల్హోత్రా, సబ్యసాచి, వెర్సాచే లాంటి ప్రత్యేకంగా కొలతలకు తగ్గట్టుగా తయారు చేస్తారు. ఇవి చాలా ఖరీదైనవి. ఒక రకమైన డిజైన్ ఒక్కరి దగ్గర మాత్రమే ఉంటుంది. అథ్లీజర్ ఎయిర్పోర్ట్ అండ్ జిమ్ లుక్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ట్రెండ్ ఇది. ప్రయాణాల్లో, జిమ్‌కు వెళ్లేటప్పుడు వారు అథ్లీజర్ స్టైల్‌ను ఎంచుకుంటారు. ట్రాక్ ప్యాంట్లు, బ్రాండెడ్ హూడీలు, స్నీకర్లు యోగా వేర్ ఇందులో భాగాలుగా కనిపిస్తాయి. నైకీ, అడిడాస్ లేదా లూలూలెమన్ వంటి బ్రాండ్లను ఎక్కువగా ఇష్టపడతారు. పెళ్లిళ్లు, పూజలు , సినిమా ప్రమోషన్ల సమయంలో సెలబ్రిటీలు సాంప్రదాయ దుస్తులు ధరిస్తారు. ప్రస్తుతం సంప్రదాయ దుస్తులకు మోడరన్ టచ్ ఇచ్చే ఫ్యూజన్ వేర్స్. అంటే చీరపై బెల్ట్ ధరించడం లేదా లెహంగాపై క్రాప్ టాప్ లను ఎంచుకోవడం. ఓవర్ సైజ్డ్ టీషర్టులు, రిప్డ్ జీన్స్ , ఖరీదైన షూస్ ఈ లుక్‌లో ప్రధానం. ఇలా ఎన్ని రకాల ఫ్యాషన్ దుస్తులున్నా? సంప్రదాయ చీరకట్టు మాత్రం అన్నింటికంటే ప్రత్యేకమనే చెప్పాలి. ంశ్రీబనీ ఖీవజీట – రీమేక్ లకు అతడు అందుకే దూరం! ఇదే విషయాన్ని మాలీవుడ్ హీరోయిన్ మాళవికా మోహనన్ మరోసారి ఉద్ఘాటించింది. కొందరు పేరు కోసమే ఫ్యాషన్ ట్రెండ్ ని అనుసరించడానికి ప్రయత్నిస్తారు. కానీ అలా చేస్తే దీర్ఘ కాలం దాన్ని కొనసాగించలేమన్నది తన అభిప్రాయంగా పేర్కొంది. తాను ఫ్యాషన్ విషయంలో ఒకే శైలికి పరిమితం కానంది. 'ఇండియా లాంటి గొప్ప దేశంలో పెరిగినప్పుడు రకరకాల దుస్తులను చూస్తుంటాం. నాకు చిన్నప్పటి అమ్మ చేనేత చీరలు కట్టుకోవడం చూస్తూ పెరిగాను. నా దృష్టిలో ఫ్యాషన్ అంటే చీరలు కట్టుకుని నుదిటపై ఎర్రబొట్టు..కళ్లకు కాటుక, పువ్వులు పెట్టుకోవడమే.అంతకు మించి భారత దేశంలో గొప్ప ఫ్యాషన్ అంటూ మరొకటి లేదు. మన సంస్కృతి, సంప్రదాయాల్ని మించిన ఫ్యాషన్ కన్నా ఏదీ గొప్పది కాదని తెలిపింది. చీరందం గురించి గొప్పగా వర్ణించే నాయికలు చాలా తక్కువ మంది ఉంటారు. అందులో మాళవిక ఒకరు. కేరళ నుంచి దిగుమతి అయింది. ఈ బ్యూటీ ఇటీవలే రిలీజ్ అయిన 'ది రాజాసాబ్' తో పరిచయమైన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి అమ్మడి చేతిలో తెలుగులో కొత్త అవకాశాలైతే లేవు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**